జువ్వాడి చొక్కారావుకు ఘన నివాళి

చొక్కారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు

రాంనగర్, జూలై 19 : దివంగత కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని చొక్కారావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, పురుమల్ల శ్రీనివాస్, నాయకుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరై పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, వెన్న రాజమల్లయ్య, పడాల రాహుల్, చాడగొండ బుచ్చిరెడ్డి, కొరివి అరుణ్ కుమార్, గంట శ్రీనివాస్, కాడే శంకర్, గడ్డం విలాస్ రెడ్డి, పురం రాజేశం పాల్గొన్నారు.

విభజన హామీలను అమలు చేయాలి: చాడ వెంకట్‌రెడ్డి

తెలంగాణ చౌక్,జూలై 19: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ప్రాణిహిత చేవేళ్లకు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుపెట్టాలన్నారు. ఈ విషయంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపాలని కోరారు. శుక్రవారం కరీంనగర్‌లోని సీపీఐ ఆఫీసు బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణిని ప్రైవేట్‌పరం చేసేందుకే కేంద్రం బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలన్నారు. అలాగే అర్హులందరికీ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్, బోయిని అశోక్‌కుమార్ ఉన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

హుజూరాబాద్ రూరల్, జూలై 19: కాంగ్రెస్ పార్టీ రైతులను వంచించి మోసం చేసిందని, ఎన్నికల సందర్భంగా రుణమాఫీ విషయంలో చెప్పింది ఒకటి.. నేడు చేస్తున్నది మరొకటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలో స్థానిక బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించాడు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తర్వాత తెలంగాణ ప్రజల్లో మోసపోయి దగాపడ్డామనే భావన ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అన్ కండిషన్‌గా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసింహ రాజు, బింగి కరుణాకర్, పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు మండలాధ్యక్షుడు రాముల కుమార్, జిల్లా నాయకులు, పట్టణ మండల, నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు. బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పొన్నం.. మీ సవాల్‌కు మేం రెడీ'

విద్యానగర్, జూలై 19: 'పొన్నం మీ సవాల్‌కు మేం రెడీ. 70 శాతం మంది రైతులకు రూ లక్ష మాఫీ వర్తించలేదని మేము నిరూపిస్తాం. మరి మీరు రాజీనామా చేసినందుకు సిద్ధమా?' అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ, దమ్ముంటే పంట రుణాలు, రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

రాంనగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులతో రాయిస్తున్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి

అల్గునూర్ అంగన్‌వాడీలో చిన్నారికి అన్నప్రాసన చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత

- రెండున్నరేళ్లలోపు పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలి
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- శుక్రవారం సభ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

కార్పొరేషన్/ కలెక్టరేట్/శంకరపట్నం/ చిగురుమామిడి/ గంగాధర/ గన్నేరువరం, జూలై 19: అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీహరిశంకర్ సూచించారు. శుక్రవారం రాంనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు తమ ప్రీస్కూల్ పిల్లలను పంపించాలన్నారు. కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు స్వప్న, శ్రీలత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- 26వ డివిజన్‌లో నిర్వహించిన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నక్క పద్మా కృష్ణ పాల్గొన్నారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి, మంచి ఆహారంతో పాటు విద్యనందించేందుకు కృషి చేయాలన్నారు.
- నగరంలోని కార్ఖానాగడ్డ అంగన్‌వాడీ 1 కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజమణి పాల్గొని మాట్లాడుతూ, ముసురు వానలు పడుతున్న క్రమంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షపు నీరు నిలిచి ఉంటే వాటిలో దోమల బెడద పెరిగి డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం చిన్నారుల్లో ఐరన్ లోపాన్ని నివారిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రామక్క, అంజలి, కళావతి, తల్లులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.
- అల్గునూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో పాల్గొన్న సూపర్‌వైజర్ శ్రీలత మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీలో పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెలా పిల్లల బరువు చూపించుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీవాణి, ఆశ కార్యకర్తలు స్వరూప, కనకలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు జమున, అన్నపూర్ణ, వేణుకుమారి, చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.
- శంకరపట్నం మండలం కొత్తగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి పాల్గొని చిన్నారుల తల్లులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య సంరక్షణకు మహిళలు, తల్లులు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి, అంగన్‌వాడీ టీచర్లు విజయ, భారతి, పంచాయతీ కార్యదర్శి మమత, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.
- గంగాధర మండలం ఆచంపల్లి, గంగాధర అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగాధరలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో దమ్మని రాము పాల్గొని పోషకాహారం, పరిశుభ్రత, చిల్డ్రన్, మహిళా హెల్ప్‌లైన్ గురించి వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, రేణుక, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.
- చిగురుమామిడి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య సూత్రాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఏఎన్ఎం రజిత, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ, సంపూర్ణ, ఇందిర, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.
- గన్నేరువరం మండలం ఖాసీంపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించగా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రత్ సుల్తాన పాల్గొని పౌష్టికాహారం, గర్భిణుల ఆరోగ్యం, సీజనల్ వ్యాధులు, పిల్లల పెరుగుదలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, శ్యామల పాల్గొన్నారు.

'రైతులందరికీ రుణమాఫీ ఎందుకు చేయలేదు?'

సైదాపూర్, జూలై 19: రూ.లక్షలోపు రుణం ఉన్న రైతులందరికీ ఎందుకు మాఫీ చేయలేదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెమేలా రాజేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రైతు భరోసా' కింద ఇప్పటి వరకు పెట్టుబడి సాయం అందించకపోగా, రుణమాఫీ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు.

మానసికోల్లాసంతో పని ఒత్తిడి దూరం

మెహందీ పెట్టుకున్న ఆర్టీసీ మహిళా సిబ్బందితో ఆర్ఎం సుచరిత

తెలంగాణచౌక్, జూలై 19: రోజు వారీ పని ఒత్తిడి దూరం చేసుకోవడానికి మానసికోల్లాసాన్ని పెంపొందించుకోవాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత పేర్కొన్నారు. డిపో-2లో శుక్రవారం మహిళా కార్మికులతో నిర్వహించిన మెహందీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మానసికోల్లాసం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. సమష్టి కృషితోనే లక్ష్య సాధన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమం ఆర్గనైజర్ కమల, డిప్యూటీ డీఆర్ఎం భూపతిరెడ్డి, డిపో-2 మేనేజర్ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో అట్టహాసంగా బోనాల జాతర

బోనాల వేడుకల్లో పాల్గొన్న నరేందర్ రెడ్డి, విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, జూలై 19 : జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన బోనాల జాతర అట్టహాసంగా సాగగా, విద్యార్థులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ వేడుకలను విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏటా ఆషాఢంలో అమ్మవార్లకు బోనాలు సమర్పించడం మన ఆనవాయితీ అని, రాష్ట్రంలో ఇలాంటి వేడుకలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దవాఖానను పరిశీలించిన కాయకల్ప బృందం

హుజూరాబాద్ రూరల్, జూలై19: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను శుక్రవారం కాయకల్ప అవార్డు బృందం సభ్యులు డాక్టర్ హరిప్రియ, క్వాలిటీ మేనేజర్ సురేశ్ పరిశీలించారు. దవాఖానలోని అన్ని విభాగాలను చూసి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్ రావు, ఏవో నారాయణరెడ్డితో మాట్లాడారు. పలు విషయాలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు.

11 మంది ఎస్ఐల బదిలీ

రాంనగర్, జూలై 19 :కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 11 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న డీ చంద్రశేఖర్‌ను కరీంనగర్ టూ టౌన్‌కు, టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎస్.శ్రీధర్‌ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, కమిషనరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న జి.అనూషను చొప్పదండి ఎస్ఐగా, చొప్పదండి ఎస్ఐగా పనిచేస్తున్న ఉపేంద్రాచారిని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు. అలాగే కమిషనరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న యూనస్ అహ్మద్ అలీని హుజూరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, కమిషనరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న టి.వివేక్‌ను జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు , కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పి. అభిలాష్‌ను కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్. రాజేశ్‌ను వి.ఆర్‌కు, కమిషనరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఎన్. శ్రీనివాస్‌ను కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్‌కు, హుజూరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న జి. సాంబయ్యను సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు, కరీంనగర్ వి.ఆర్‌లో ఉన్న ఎస్.హనుమంతరావును పోలీస్ కంట్రోల్ రూమ్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

భారత నాస్తిక సమాజం మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

కలెక్టరేట్, జూలై 19 : భారత నాస్తిక సమాజం మూడో రాష్ట్ర మహాసభల గోడప్రతులను ఆ సంఘం ప్రతినిధులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు చార్వాక మాట్లాడుతూ, ఈనెల 24న హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లిలో గల పీఆర్‌రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన డా.జయగోపాల్ ప్రాంగణంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలకు విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రజాసంఘాలు, శాస్త్రీయ దృక్పథం కలిగిన ప్రతి వ్యక్తి హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ బొత్తా వెంకటమల్లయ్య, మాట్ల రమేశ్, ఎం.సుదర్శన్, సుమన్, నర్సింహ, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడిగా దుస్స సాగర్

శంకరపట్నం, జూలై 19: బీసీ విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడిగా తాడికల్ గ్రామానికి చెందిన దుస్స సాగర్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్‌కుమార్ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు బొంగోని అభిలాష్, గౌడ్, జీడి వెంకటేశ్, సాగర్, సంతోష్, చల్ల రాజు, కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

శంకరపట్నం, జూలై 19: ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు శుక్రవారం భిక్షాటనకు దిగారు. నిరసన కార్యక్రమంలో భాగంగా 21న ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేత, 22న కలెక్టరేట్ల ముట్టడి, 26న చలో హైదరాబాద్‌కు పిలుపు ఇచ్చినట్లు పంచాయతీ కార్మికుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం తెలిపారు. మల్టీపర్పస్ విధానం రద్దు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, 010 పద్దు కింద ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలనే డిమాండ్లతో ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. సీఐటీయూ మండలాధ్యక్షుడు ఎల్కపెల్లి సారయ్య, ఉపాధ్యక్షులు భూమయ్య, కొయ్యడ సమ్మయ్య, ఎల్లయ్య, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

సింగిల్ విండోలో 450 మంది రైతులకు రుణమాఫీ

చొప్పదండి, జూలై 19: రాష్ట్రంలోని రైతులకు రూ.లక్ష లోపు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చొప్పదండి సింగిల్‌విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి కృతజ్ఞతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సంఘంలోని 450 మంది రైతులకు రూ.2,30,64,222.00 విడుదలయ్యాయని, వాటిని శుక్రవారం సంఘం సిబ్బంది రైతుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. తిరిగి కొత్తగా అప్పు తీసుకునే రైతులు సోమవారం నుంచి చొప్పదండిలోని సంఘ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బేడ బుడగ జంగాలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాల జారీ నిలిపివేయాలి

నాయబ్‌తహసీల్దార్ అరుణ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న మండల దళిత సంఘాల నాయకులు

రామడుగు, జూలై 19 : మండలంలోని రామడుగు, గోపాల్‌రావుపేట, వెలిచాల, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల జారీని వెంటనే నిలిపివేయాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు శుక్రవారం మండల తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత గ్రాడ్యుయేట్ జేఏసీ చైర్మన్ బండపెల్లి శ్రీకృష్ణ మాట్లాడుతూ, నిజమైన దళితులకు అన్యాయం చేస్తూ ఇతర కులాలవారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం సరికాదని, దీనిపై దళిత సంఘాలు అలుపెరగని పోరాటానికి సిద్ధమన్నారు. ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని లబ్ధి పొందడంపై సంబంధిత కులాల వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెలిచాల మాల సంఘం అధ్యక్షుడు కనకయ్య, గోపాల్‌రావుపేట అంబేంద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేణికుంట అశోక్, నాయకులు ఎల్లయ్య, వీరయ్య, అరుణ్‌కుమార్, పూడూరి మల్లేశం, తోడేటి శ్రీనివాస్, శంకర్, పలు గ్రామాలకు చెందిన దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

రీజనల్ స్థాయిలో మూడో స్థానంలో చొప్పదండి నవోదయ

చొప్పదండి , జూలై 19 : 2024- 2025 విద్యాసంవత్సరానికి చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం దక్షిణ భారతదేశంలో మూడో స్థానం సాధించి రికార్డ్ సృష్టించింది. ఈ మేరకు జూన్ 24 నుంచి 26 వరకు జరిగిన దక్షిణ భారతదేశంలోని విద్యాలయాల ప్రిన్సిపాల్స్ కాన్ఫరెన్స్‌లో నవోదయ విద్యాలయ సమితి జాయింట్ కమిషనర్ రీజినల్ స్థాయి అవార్డును ప్రిన్సిపాల్ పి.మంగతాయారుకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నవోదయ విద్యాలయంలోని 10, 12 తరగతుల విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలతోనే రీజనల్ స్థాయిలో చొప్పదండి నవోదయ విద్యాలయం మూడో స్థానంలో నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల స్వీకరణ

చొప్పదండి, జూలై 19: ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతిలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నట్లు నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు 01-05- 2013 నుంచి 31-07 -2017 మధ్య జన్మించి ఉండాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు, నాలుగు, ఐదో తరగతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలో చదివి ఉండాలని పేర్కొన్నారు. 16-09-2024తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 18-01-2025న పరీక్ష ఉంటుందని తెలిపారు.

ఏఎంసీ నూతన పాలకవర్గం

చొప్పదండి, జూలై 19: చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్‌గా మునిగాల రాజేందర్, సభ్యులుగా చుప్పా శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, జక్కుల అనిల్ కుమార్, గోస్కుల కొమిరెల్లి, పత్తిపాక నర్సయ్య, వల్లాల యాదిరెడ్డి, జతరగొండ ఓదయ్య, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్, యమ్సాని సాంబయ్య, పట్టూరి కిషన్ నియామకమైనట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జూలై 19: ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 30, 31 తేదీల్లో చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజ్ మాదిగా పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్ భవనంలో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చలో ఢిల్లీతో పాటు సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు కొండగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325766-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముదిరాజ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

చొప్పదండి , జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ముదిరాజ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు కుందేళ్ల బాలకిషన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల ముదిరాజ్ మహాసభ నాయకులతో కలిసి తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి, బైక్ ర్యాలీగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం అందజేశారు.

హుజూరాబాద్‌లో డ్రై డే

హుజూరాబాద్ రూరల్, జూలై 19: పట్టణంలోని 28వ వార్డులో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి.. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎక్కువ కాలం పాటు నిల్వ ఉన్న నీటిని తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య, ఆరోగ్య శాఖ అధికారి జరీనా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కిషన్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జూలై 19: నగరంలోని పద్మనగర్ 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ పనుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మనగర్, రాంనగర్, మంకమ్మతోట, సంతోష్ నగర్, వినాయక నగర